క్లుప్తంగా

కరాటేలో గోల్డ్‌మెడల్స్



మెడల్స్‌తో విద్యార్థులు

కొండపాక(గజ్వేల్): మండలంలోని దుద్దెడకు చెందిన విద్యార్థులు కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించారు. హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో గ్రామానికి చెందిన కొమ్ము కల్పన, పల్లె హాసినీ కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్, అనంతుల హరిప్రసాద్, కొమ్ము రక్షణ స్పైరింగ్ విభాగంలో రజత పతకాలను అందుకున్నట్లు మాస్టర్ తిరుపతి తెలిపారు.

అంగన్‌వాడీ సేవలను విస్తృత పరచాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గంగాపూర్‌లో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్రాలకు వచ్చే పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు ఉండేలా ఆహారం అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకునేలా చైతన్య పర్చాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తూ సేవలను చక్కగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు



ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపును సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ అధికారి రంగారావు పర్యవేక్షణలో నిర్వహించారు. 15 సెప్టెంబర్ 2022 నుంచి 30 జనవరి 2023 వరకు భక్తులు స్వామివారికి కానుకలుగా సమర్పించిన మొత్తాన్ని లెక్కించారు. హుండీ ఆదాయం రూ.16,07,295 వచ్చిందని, ఈ నగదును ఏపీజీవీబీ సిద్దిపేట గ్రామీణ బ్యాంక్ నందు జమ చేసినట్లు పర్యవేక్షక అధికారి రంగారావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అనువంశిక ధర్మకర్త, చైర్మన్ నగేష్ విష్ణు, ఆలయ ఈఓ విశ్వనాథ్ శర్మ, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, వికాస్ తరంగిణి సభ్యులు, సంతోషీమాత సేవా సభ్యులు, శ్రీరాజరాజేశ్వరి మాత సేవా సభ్యులు, ఆలయ అర్చక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కృత్తిక మహోత్సవం

వర్గల్(గజ్వేల్): వర్గల్ విద్యాధరి క్షేత్రంలోని సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో సోమవారం స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా కృత్తిక మహోత్సవాన్ని ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం ఆలయ వ్యవస్థాపకుడు చంద్రశేఖరశర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో వేదపండితులు, వేద విద్యార్థులు లక్ష సుబ్రహ్మణ్యానామాలు పఠిస్తూ మూలవిరాట్‌కు విశేషాభిషేకం చేశారు. అనంతరం శ్రీవల్లీ దేవసేన సమేతులైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని పూలమాలికలతో అలంకరించారు.

విద్యార్థికి అభినందన

గజ్వేల్‌రూరల్: ఫేస్ పేయింటింగ్ విభాగంలో తమ కళాశాలకు చెందిన విద్యార్థి భాస్కర్‌కు ప్రథమ బహుమతి లభించడం సంతోషంగా ఉందని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ(ఎంకాం)ఫైనలియర్ చదువుతున్న భాస్కర్ ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కామర్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మీట్‌లో భాగంగా జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్నాడు. ఈ పోటీల్లో భాస్కర్ ఫేస్ పేయింటింగ్‌లో ప్రథమ స్థానంలో నిలవగా విశ్వవిద్యాలయ అధికారులు మెమొంటోతో పాటు సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థి భాస్కర్‌ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు, అధ్యాపకులు రమేష్‌బాబు, బాలరాజు, కామర్స్ అధ్యాపకులు మార్కండేయ, లక్ష్మీనర్సయ్య, శ్రీధర్, రజిత పాల్గొన్నారు.

నర్సరీలో మొక్కలు పెంచాలి

హుస్నాబాద్‌రూరల్: మన ఊరు నర్సరీలో మొక్కలు ఎండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ కుమారస్వామి అన్నారు. సోమవారం కూచనపెల్లి గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. వచ్చే హరితహారంకు కావాల్సిన మొక్కలను మన నర్సరీలో పెంచుకోవాలని సూచించారు. రైతులకు కావాల్సిన మొక్కలను నర్సరీలో పెంచితే మన లక్ష్యం చేరుకుంటామన్నారు. వీరి వెంట టీఏ పరశురామ్, సర్పంచ్ రామచంద్రారెడ్డిలు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

చేర్యాల(సిద్దిపేట): సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కడవేర్గు గ్రామంలో రూ.145.12లక్షల వ్యయంతో నిర్మిస్తున్న 33/11కేవీ సబ్‌స్టేషన్ పనులను ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, సర్పంచ్ కొమ్ముల స్వప్నతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నిర్మించిన రైతు వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని బీజేపీ, కాంగ్రెస్‌లు సంక్షేమ పథకాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పథకాలను ఉచితాలుగా చిత్రీకరించి అడ్డుకోవాలని చూస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, కడవేర్గు గ్రామ ఎంపీటీసీ గదరాజు యాదగిరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల్‌రాజు, రైతుబంధు మండల కో–ఆర్డినేటర్ తాడెం రంజిత, పీఏసీఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి నర్సయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ మహేశ్‌కుమార్, డీఈ శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎస్.కె.ఆరీఫా, ఆర్ఐ రాజేందర్‌రెడ్డి, ఎంపీఈఓ మహబూబ్‌అలీ, నాయకులు బాల్‌నర్సయ్య, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



కోహెడ రైతువేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

కోహెడ(హుస్నాబాద్): రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతువేదిక కార్యాలయం ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు బీమా, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి రైతు కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారన్నారు. అంతకుముందు మదిరాజ్ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి, జెడ్పీటీసీ శ్యామల, సర్పంచ్ పెరియాల నవ్య, భాగ్యలక్ష్మి, కర్ర శ్రీహరి, అవుల మహేందర్ పాల్గొన్నారు.

కోహెడరూరల్(హుస్నాబాద్): సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెంది దేశంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణపూర్ గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించిన ముదిరాజ్ సంఘ భవనం, అలాగే గొట్లమిట్ల గ్రామంలో రూ.16లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన గొట్లమిట్ల గ్రామంలో 4 గుంటల భూమిని గ్రామ పంచాయతీకి విరాళంగా ఇచ్చిన భూడిద శ్రీధర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి, ఎంపీపీ కీర్తిసురేష్, జెడ్పీటీసీ శ్యామల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోండి



సిద్దిపేటజోన్: శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, కమిషనర్ రవీందర్‌రెడ్డి



తిమ్మాపూర్‌లో శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

హుస్నాబాద్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణంలోని 2వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్ రమ, సిబ్బంది పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి సరోజిని అన్నారు. సోమవారం దుబ్బాక పట్టణంలోని 19వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంతవరకు జరిగిన పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సలీమియా, మున్సిపల్ కమిషనర్ గణేశ్‌రెడ్డి, వైద్యాధికారులు ఉన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని తిమ్మాపూర్, చిట్టాపూర్, ఆకారం గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను సోమవారం జిల్లా మానిటరింగ్, బీసీ వెల్ఫేర్ అధికారిణి సరోజ పరిశీలించారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శిబిరాన్ని ఎంపీపీ పుష్పలత, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ శిబిరాన్ని పరిశీలించి పరీక్షల కోసం వచ్చిన వృద్ధులతో మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ మాధవి, ఎంపీడీఓ భాస్కరశర్మ, ఏఎంసీ చైర్మన్ జ్యోతి, సర్పంచ్ రాజయ్య, మెడికల్ ఆఫీసర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటజోన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు నేడు దేశానికి ఆదర్శంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల అన్నారు. సోమవారం 23వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని 7, 24, 43వ వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలను మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కనకరాజు పరిశీలించారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట మినీ గూడ్స్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కంటి వెలుగు శిబిరంను సోమవారం ఏర్పాటు చేశారు. సిద్దిపేట డీసీఎం అసోసియేషన్ డ్రైవర్స్, క్లీనర్స్, మెకానిక్స్ 200 మంది పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరాన్ని ఓఎస్‌డీ బాల్‌రాజు, సిద్దిపేట జిల్లా రవాణా శాఖ సభ్యుడు ఇర్షాద్ హుస్సేన్‌లు సందర్శించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంజి, అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి


మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి



సమీక్షలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి

సిద్దిపేటజోన్: పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పనుల స్థితిగతులు, బీటీ రోడ్లు, రహదారుల తదితర అంశాలపై ఆరా తీశారు. అంతకుముందు పలు వార్డుల్లో ఉన్న పాఠశాలలు పరిశీలించి ‘మన ఊరు–మన బడి’ పనులు గూర్చి తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

దుబ్బాకటౌన్: పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి పథకం వరం అని ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. సోమవారం దుబ్బాకలో జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీతో పాటు మండలంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఉన్నారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్‌లో సోమవారం క్రికెట్ కిట్లు పంపిణీ చేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపికృష్ణ, వంశీ, ప్రతాప్, అంజితో పాటు క్రికెట్ టీమ్ సభ్యులు రాజు, కరుణాకర్, సుమన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న కౌన్సిలర్లు

దుబ్బాక: బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ధర్మాజీపేట కౌన్సిలర్లు స్వామి, బాలకృష్ణ గౌడ్, కనకయ్య, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంశీకృష్ణగౌడ్ అన్నారు. సోమవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేటలో 28, 29, 30 బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 28వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా అనంతుల చంద్రం, 29వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా దివిటి సత్యనారాయణ, 30వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాజిపురం దుబ్బయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మహిళా విభాగం ఇన్‌చార్జిగా గంట శాంత, సోషల్ మీడియా ఇన్‌చార్జిలుగా మహేందర్, కనకరాజులను ఏకగ్రావంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజమౌళిపంతులు, కో–ఆప్షన్ పెంటమ్మ, నాయకులు తదితరులున్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో బీఆర్ఎస్ బూత్ లెవల్ కమిటీని సోమవారం ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా మాయస మురళి, చిలుక స్వామి, నరేష్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ మేరకు కమిటీ సభ్యులకు నియామకపత్రాలను బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య అందించారు. కార్యక్రమంలో దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ కై లాసం, అక్బర్‌పేట–భూంపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోరెం రాజేశ్వర్, సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే**

అక్కన్నపేట(హుస్నాబాద్): రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అక్కన్నపేట గ్రామ సర్పంచ్ ముత్యాల సంజీవ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎదుట నుంచి కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ముగింపు సందర్భంగా మండల నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, దామోదర్, నాయకులు పాల్గొన్నారు.

◆ **ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం**

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పట్టణ కేంద్రంలో చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆముదాల రంజిత్‌రెడ్డి, అరుణ్, అరవింద్, యుగంధర్, శ్రీకాంత్, రాకేష్, హేమంత్, సతీష్, భరత్, అజయ్, సాయిచరణ్ పాల్గొన్నారు.

◆ **హాత్‌సే హాత్ జోడోయాత్రను విజయవంతం చేయాలి**

తొగుట(దుబ్బాక): వచ్చే నెల 1 నుంచి చేపట్టే హాత్‌సే హాత్ జోడోయాత్రను ప్రజలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. పెద్ద మాసాన్‌పల్లి రేణుకా ఎల్లమ్మ ఆలయం నుంచి దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పాదయాత్రను ప్రారంభిస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ కార్యదర్శి తిరుపతి, దుబ్బాక నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు బాలమల్లు, నాయకులు నర్సింలు, నరేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

◆ **కురుమ సంఘం కొండపాక మండల అధ్యక్షుడిగా రమేశ్**

కొండపాక(గజ్వేల్): మండలంలోని సిర్సనగండ్ల ఉపసర్పంచ్ ఎర్రోళ్ల రమేశ్ కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా సోమవారం నియామకమయ్యారు. ఈ మేరకు కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిందం రాజమల్లయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పుల్ల బీరయ్య, పులిరాజ్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

◆ **క్రీడలతో స్నేహభావం పెంపు**

మద్దూరు(హుస్నాబాద్): క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అన్నారు. సోమవారం చేర్యాల మండలంలోని అర్జున్‌పట్ల గ్రామంలో అర్జున్‌పట్ల స్పోర్ట్స్ కబ్ల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంబాల మహేష్, కమలాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

◆ **నకిలీ దివ్యాంగులను గుర్తించాలి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీల్లో నకిలీ దివ్యాంగులను గుర్తించి, అసలైన దివ్యాంగులకు న్యాయం జరిగే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండు శంకర్ అన్నారు. సోమవారం ఈ మేరకు దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సెక్టోరియల్ అధికారి రంగనాథ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూపతిరెడ్డి పాల్గొన్నారు.

◆ **సమస్యలు పరిష్కరించాలి**

చేర్యాల(సిద్దిపేట): గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని కడవేర్గు గ్రామస్తులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కోరారు. సోమవారం గ్రామంలో పలు కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ప్రారంభించిన లోలెవల్ బ్రిడ్జి పనులు మొదలు కాలేదని, గ్రామంలో వాటర్ ప్లాంట్ పాడైన ఎవరూ పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యేకు తెలిపారు. వెంటనే పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

◆ **‘డబుల్’ బెడ్రూంలో అంగన్‌వాడీ కేంద్రం**

దుబ్బాక: అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించడానికి డబుల్ బెడ్రూం ఇళ్లలో గదులను కేటాయించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ చంద్రకళ కమిషనర్ గణేషరెడ్డి, దుబ్బాక తహసీల్దార్ సలీంమియ్యాను కోరడంతో సోమవారం వారు గదులను పరిశీలించారు. ఒక డబుల్ బెడ్రూంను కేటాయించినట్లు కమిషనర్ తెలిపారు.

◆ **దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి**

సిద్దిపేటరూరల్: జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం తెలంగాణ దివ్యాంగుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు మోటార్ వెహికిల్స్, దళితబంధు, ఉచిత విద్యుత్, బ్యాక్‌లోన్స్ వంటివి అందించాలన్నారు.

◆ **విద్యావ్యవస్థలో సీఆర్పీలది కీలకపాత్ర**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యావ్యవస్థ బలోపేతంలో సీఆర్పీల పాత్ర ఎంతో కీలకమైనదని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సీఆర్పీల కేలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఈఓలు యాదవరెడ్డి, నర్సింహారెడ్డి, రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, కాంప్లెక్స్ హెచ్ఎంలు పద్మయ్య, సెక్టోరియల్ అధికారులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ములుగు సమావేశంలో ఎంపీపీ లావణ్య



మాట్లాడుతున్న ఎంపీపీ లావణ్య

ములుగు(గజ్వేల్): ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ములుగు ఎంపీపీ లావణ్యఅంజన్‌గౌడ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు ముందుకు సాగాలన్నారు. అనంతరం సమావేశంలో ఆయా గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు సమస్యలను లేవనెత్తారు. వివిధ శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. సర్పంచ్‌లు మాత్రం సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో తక్కువ సమయంలోనే అధికారులు సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, జెడ్పీటీసీ జయమ్మఅర్జున్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సలీం, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

అ‘పూర్వ’ సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994–95 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన 38 మంది విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయురాలు శశికళ, పూర్వ విద్యార్థులు కొడముంజ బాలరాజు, వినోద్, గుగులోతు రవి, మధు, శ్రీనివాస్, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

హిందీ భాషతో ఐకమత్య భావన



దుబ్బాకటౌన్: విద్యార్థికి ప్రశంస పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు



చిన్నకోడూరు(సిద్దిపేట): బహుమతులు, ప్రశంస పత్రాలతో విద్యార్థులు

చిన్నకోడూరు(సిద్దిపేట): హిందీ భాషతోనే దేశంలో ఐకమత్య భావన పెరుగుతుందని ఎంఈఓ దేశిరెడ్డి అన్నారు. హిందీ ప్రచార మండలి సిద్దిపేట వారి ఆధ్వర్యంలో సోమవారం చిన్నకోడూరు ఉన్నత పాఠశాలలో మండల స్థాయి హిందీ ప్రతిభా పరీక్షా పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రాజం, నందకుమార్, లావణ్య, హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): మండల స్థాయి హిందీ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా వివిధ పాఠశాలల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను హెచ్ఎం రవీందర్‌రెడ్డి అభినందించి డిక్షనరీ, ప్రశంస పత్రం అందజేశారు.

చేర్యాల(సిద్దిపేట): దేశ సంస్కృతీ, సమైక్యతను కాపాడేందుకు ప్రతీ ఒక్కరూ జాతీయ భాష హిందీని నేర్చుకోవాలని హిందీభాష ఉపాధ్యాయుల ఫోరం చేర్యాల మండల బాధ్యుడు పాషా అన్నారు. సోమవారం స్థానిక సాధన జూనియర్ కళాశాలలో నిర్వహించిన మండల స్థాయి హిందీ ప్రతిభా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కిష్టయ్య, సంతోష్, సజీద, నుజహత్, జ్యోతి, రఫత్, రేణుక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): హిందీ భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిద్దిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం భగవంతయ్య అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పరీక్ష సోమవారం నిర్వహించారు. మొత్తం 13 పాఠశాలల నుంచి 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు జి.తిరుపతిరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభాకర్, శ్రీకాంత్, శ్రీనివాస్, జ్యోతిర్మయి, శోభారాణి, శ్రీలత పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని శృతి కీర్తన ప్రథమస్థానం సాధించింది. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థినితో పాటు హిందీ ఉపాధ్యాయులు బాలకృష్ణను ఇన్‌చార్జి హెచ్ఎం విష్ణువర్ధన్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి



సిద్దిపేటజోన్: విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడుసాయిరాం



హుస్నాబాద్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, తదితరులు

గజ్వేల్‌రూరల్: మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గంలో పయనించి అందరితో సత్ప్రవర్తనతో మెలగాలని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, సెక్రటరీ జాన్‌వెస్లీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు. అలాగే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కోర్టు ఎదుట గల గాంధీ విగ్రహానికి న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంగడిబజార్ మార్గంలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు నివాళులర్పించారు.

సిద్దిపేటజోన్: జిల్లా కేంద్రంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన భారీ కాంస్య గాంధీ విగ్రహానికి రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సిద్దిపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంతోషీమాత దేవస్థాన పాలకమండలి సభ్యులు సంతోష్‌కుమార్, అసోషియేషన్ ప్రతినిధులు బాలకిషన్, యాదగిరి, రాజు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: అహింసా మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప మానవతావాది మహాత్మాగాంధీ అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించిన వారిలో సింగిల్ విండో చైర్మన్ శివయ్య, నాయకులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేంద్రంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రెసిడెంట్ కాచం నవీన్‌కుమార్ సోమవారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.